క్లుప్తంగా

ఎంజీయూ అధ్యాపకురాలికి ఉస్మానియా డాక్టరేట్



శాంతకుమారిని అభినందిస్తున్న వీసీ అల్తాఫ్ హుస్సేన్

నల్లగొండ టూటౌన్: ఎంజీయూ అధ్యాపకురాలు శాంతకుమారి ఉస్మానియా విశ్వవిద్యాలయం నుంచి మంగళవారం డాక్టరేట్ పట్టా పొందారు. ఉస్మానియా విశ్వవిద్యాలయం ఆచార్యులు డీ.రవీందర్ పర్యవేక్షణలో 'నియోడియం గెడలోనియంలను నికెల్, నిఖిల్–జింక్ ఫెరైట్ల సంయోగం చెందిన నానో ఫర్ రైట్ల ధర్మాలు' అనే అంశంపై పరిశోధన చేసి గ్రంథాన్ని సమర్పించారు. తాను చేసిన పరిశోధనలోని అంశాలకు సంబంధించిన పదార్థాలను డాటా స్టోరేజీ పరికరాల తయారీలో ఆడియో వీడియో టేప్ పిగ్మెంట్లలో మ్యాగ్నెటిక్ సెన్సార్లను డ్రగ్ డెలివరీలో, డేటా స్టోరేజ్ డివైజ్‌లలో వినియోగిస్తారని శాంతకుమారి తెలిపారు. శాంతకుమారి డాక్టరేట్ అందుకోవడంపై ఎంజీయూ వీసీ ఖాజా అల్తాఫ్ హుస్సేన్, అధ్యాపకులు డా.సత్తిరెడ్డి అభినందనలు తెలిపారు.

పోస్టర్ ఆవిష్కరణ



పోస్టర్ ఆవిష్కరిస్తున్న నాయకులు

మర్రిగూడ : ఎస్సీ వర్గీకరణ అమలు కోసం ఈ నెల 7న తలపెట్టిన లక్ష డప్పులు, వేల గొంతుకలు ప్రదర్శన, ర్యాలీ వాల్ పోస్టర్‌ను మంగళవారం మండల కేంద్రంలో ఎమ్మార్పీఎస్, ఎంఎస్పీ జిల్లా ఉపాధ్యక్షుడు జిల్లా తిరుమలేష్ ఆవిష్కరించారు. కార్యక్రమంలో మైలారపు రాజు, కురంపల్లి అశోక్, ముక్ల వెంకటయ్య, గ్యార యాదగిరి, గ్యార నరసింహ, సురేష్, రాములు, అభిరామ్, దేవేందర్, గ్యార శ్రీను, శివాజి, శంకర్, సందీప్ పాల్గొన్నారు.

పశు వైద్య శిబిరం

మర్రిగూడ : పశుగణాభివృద్ధి సంస్థ, పశుసంవర్ధక శాఖ ఆధ్వర్యంలో మండలంలోని దామెర బీమనపల్లి గ్రామంలో మంగళవారం పశువైద్య శిబిరాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా పశువైద్యాధికారి పి.సురేందర్ మాట్లాడుతూ వైద్య శిబిరంలో 20 గేదెలకు గర్భకోశ వ్యాధులకు చికిత్స, 14 గేదెలకు చూడి పరీక్షలు, 35 దూడలకు నట్టల నివారణ మందుల పంపిణీ, 6 గేదెలకు సాధారణ చికిత్సలు చేయడంతోపాటు 40 గొర్రెలు, 10 మేకలకు దొమ్మ రోగానికి మందులు అందించినట్లు తెలిపారు. కార్యక్రమంలో గోపాలమిత్ర పర్యవేక్షకుడు ప్రసాద్, గోపాలమిత్రలు ప్రసాద్, నరేష్, సుధాకర్, రైతులు పాల్గొన్నారు.

పౌష్టికాహారంపై అవగాహన



అవగాహన కల్పిస్తున్న ఆర్గనైజేషన్ సభ్యులు

చండూరు (గట్టుప్పల్) : అయోడిన్ లోపాల వల్ల జరిగే నష్టాలు, పౌష్టికాహారం ఆవశ్యకతపై ఐటీసీ స్మార్ట్ ఇండియా వారి సహకారంతో ఇనిస్టిట్యూట్ ఫర్ గ్లోబల్ డెవలప్‌మెంట్ ఆర్గనైజేషన్ ఆధ్వర్యంలో చండూర్, గట్టుప్పల్ మండలాల పరిధిలోని కొండాపురం, పుల్లెంల, తేరేట్‌పల్లి, గట్టుప్పల్ గ్రామాల్లో డిస్ట్రిక్ట్ కోఆర్డినేటర్ సురేష్ బాబు ప్రజలకు అవగాహన కల్పించారు. కార్యక్రమంలో అనురాధ, ఆయా గ్రామాల పంచాయతీ కార్యదర్శులు, ఆశా కార్యకర్తలు, ఏఎస్ఎంలు పాల్గొన్నారు.

ఆర్థికసాయం అందజేత

కనగల్: మండల పరిధిలోని పగిడిమర్రి గ్రామానికి చెందిన పగిడిమర్రి శాంతమ్మ ఇటీవల అనారోగ్యంతో మృతిచెందింది. బాధిత కుటుంబ సభ్యులకు మాజీ ఎమ్మెల్యే కంచర్ల భూపాల్‌రెడ్డి రూ.10 వేలు పంపగా మంగళవారం గ్రామ బీఆర్ఎస్ నాయకులు అందజేశారు. కార్యక్రమంలో సింగం మల్లేష్, సుంకిరెడ్డి వెంకటరెడ్డి, ఎర్రమాద ప్రభాకర్‌రెడ్డి, సుంకిరెడ్డి నర్సిరెడ్డి, లక్ష్మయ్య ,శంకర్, కుక్కల వెంకటరెడ్డి, కోటేశ్వర్‌రెడ్డి, కృష్ణ, సైదులు, రాజు, సత్యనారాయణ పాల్గొన్నారు.

బ్రహ్మోత్సవాలు ప్రారంభం

మర్రిగూడ : మండలంలోని సరంపేట గ్రామంలో గల శ్రీస్తంభగిరి లక్ష్మీనరసింహస్వామి బ్రహ్మోత్సవాలు మంగళవారం ప్రారంభమయ్యాయి. స్వామివారు గుట్టపైకి వేంచేయడంతో బ్రహ్మోత్సవాలు ప్రారంభమయ్యాయని ఆలయ ధర్మకర్త మారెపల్లి నరసింహాచార్యులు తెలిపారు. ఈ నెల 8న స్వామివారి కల్యాణోత్సవం, 12న రథోత్సవం నిర్వహిస్తామని పేర్కొన్నారు.



శ్రీస్తంభగిరి లక్ష్మీనరసింహస్వామి

అధ్వాన రోడ్డుతో అవస్థలు !

- మరమ్మతులకు నోచుకోని కురుమర్తి రోడ్డు
- అడుగడుగునా గుంతలతో ప్రయాణికులకు కష్టాలు
- పది సంవత్సరాలుగా పట్టించుకోని పాలకులు



సత్యనారాయణపురం గ్రామ శివారులో కురుమర్తి రోడ్డుపై ఏర్పడిన గుంతలు



కంకర తేలి ప్రమాదకరంగా ఉన్న కురుమర్తి రోడ్డు

కట్టంగూర్ : మండల కేంద్రం నుంచి కురుమర్తి గ్రామానికి వెళ్లే రోడ్డుపై అడుగడుగునా గుంతలు ఏర్పడి ప్రమాదకరంగా మారి పది సంవత్సరాలు కావొస్తున్నా పట్టించుకునేవారు కరువయ్యారు. ప్రభుత్వాలు మారుతున్నా ఈ రోడ్డు పరిస్థితి మారడం లేదు. పెద్దపెద్ద గుంతలు ఏర్పడి కంకర తేలి అధ్వానంగా మారిన కురుమర్తి రోడ్డుపై ప్రయాణించేందుకు వాహనదారులు జంకుతున్నారు. కట్టంగూర్ మండలకేంద్రం నుంచి కురుమర్తి గ్రామం సుమారు 8 కిలోమీటర్ల దూరంలో ఉంటుంది. రోడ్డు పొడవునా గుంతలు ఏర్పడడంతో పట్టుమని పది నిమిషాలు చేయాల్సిన ప్రయాణం అర్ధగంటకుపైగా పడుతోంది.

ప్రమాదాలకు గురవుతున్న వాహనదారులు

కురుమర్తికి చెందిన విద్యార్థులు ఆటోల్లో, సైకిల్‌పై కట్టంగూర్ ఉన్నత పాఠశాలలో ఆంగ్లమాధ్యంలో విద్యాభ్యాసం చేసేందుకు ఈ దారిగుండా రాకపోకలు సాగిస్తుంటారు. అదేవిధంగా అక్కలాయిగూడెం ప్రజలు నిత్యం ఈ దారిగుండా మండల కేంద్రానికి వలు పనుల నిమిత్తం రాకపోకలు సాగిస్తుంటారు. శాలిగౌరారం మండలానికి చెందిన ఆకారం, వల్లాల, గురజాల, శాలిగౌరారం ప్రజలతోపాటు కట్టంగూర్ మండలానికి చెందిన గార్లబాయిగూడెం, తేలువారిగూడెం గ్రామాల ప్రజలు నిత్యం ఈ దారిగుండా మండల కేంద్రానికి రాకపోకలు సాగిస్తుంటారు. రోడ్డుపై గుంతలు ఏర్పడిన ప్రాంతంలో ఎదురెదురుగా రెండు పెద్ద వాహనాలు ఓవర్ టేక్ చేసే క్రమంలో తీవ్ర ఇబ్బంది కలుగుతోంది. సత్యనారాయణపురం గ్రామ సమీపంలో మూలమలుపు వద్ద రోడ్డుపై పెద్ద పెద్ద గుంతలు ఏర్పడి ప్రమాదకరంగా మారింది. రాత్రి పూట ద్విచక్ర వాహదారులు ఈ గుంతల్లో పడి ప్రమాదా లకు గురవుతున్నారు. అదేవిధంగా కురుమర్తి గ్రామ శివారులో రోడ్డుపై గుంతలు ఏర్పడడంతో ఈ రోడ్డు గుండా వెళ్లేందుకు వాహనదారులు భయాందోళనకు గురవుతున్నారు. రోడ్డుకు మరమ్మతులు చేపట్టాలని పలుమార్లు సంబంధిత అధికారులను, ప్రజాప్రతినిధులను కోరినా ఎవరూ పట్టించుకోవడం లేదని వాహనదారులు వాపోతున్నారు.

నిలిచిన ఆర్టీసీ బస్ సర్వీస్‌లు

నల్లగొండ నుంచి కురుమర్తి మీదుగా గురజాల గ్రామం వరకు గతంలో ఆర్టీసీ బస్సు సర్వీసులు కొనసాగేవి. మండలకేంద్రం నుంచి కురుమర్తి వరకు పెద్ద గుంతలు ఏర్పడి కంకర తేలడంతో ఆర్టీసీ అధికారులు బస్సు సర్వీసును నిలిపివేశారు. రోడ్డు పొడవునా గుంతలతో పాటు ఇరువైపులా చెట్లు పెరగడంతో నల్లగొండ నుంచి కురుమర్తి మీదుగా శాలిగౌరారం, గురజాల గ్రామాలకు వెళ్లే ఆర్టీసీ బస్సు సర్వీసులు సంవత్సరం కాలంగా నిలిచిపోయాయి. దీంతో విద్యార్థులు, ప్రజలు తీవ్రఇబ్బందులకు గురవుతున్నారు. అధికారులు స్పందించి వెంటనే రోడ్డుకు మరమ్మతులు చేపట్టి బస్సు సర్వీసును పునరుద్ధరించాలని ప్రజలు కోరుతున్నారు.

రోడ్డుకు మరమ్మతులు చేపట్టాలి



కురుమర్తి నుంచి కట్టంగూర్ వరకు సుమారు సుమారు 8 కిలో మీటర్ల మేర రోడ్డుపై అడుగడుగునా గుంతలు ఏర్పడడంతో రాకపోకలకు తీవ్ర ఇబ్బంది కలుగుతోంది. 20 సంవత్సరాల క్రితం నిర్మించిన రోడ్డు వర్షాలకు దెబ్బతిని గుంతలమయంగా మారింది. అధికారులు స్పందించి వెంటనే రోడ్డుకు మరమ్మతులు చేపట్టాలి.

– నూనె రాంబాబు, కురుమర్తి

ధర్నాను జయప్రదం చేయండి

నల్లగొండ టౌన్: కేంద్ర బడ్జెట్‌కు వ్యతిరేకంగా ఈ నెల 19న ప్రజా సంఘాల ఐక్యవేదిక ఆధ్వర్యంలో హైదరాబాద్‌లోని ఇందిరాపార్కు వద్ద నిర్వహించనున్న ధర్నాను జయప్రదం చేయాలని తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర కార్యదర్శి నారి ఐలయ్య కోరారు. మంగళవారం నల్లగొండలోని దొడ్డి కొమురయ్య భవన్‌లో జరిగిన వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ఆఫీసు బేరర్స్ సమావేశంలో ఆయన మాట్లాడారు. కేంద్ర బడ్జెట్ పేదలను నిండా ముంచిందని అన్నారు. వ్యవసాయ కార్మికులకు తీవ్ర అన్యాయం చేశారని విమర్శించారు. వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షుడు బొజ్జ చిన్న వెంకులు అధ్యక్షతన జరిగిన ఈ సమావేశంలో కంబాలపల్లి ఆనంద్, చింతపల్లి లూర్దు మారయ్య, రవి నాయక్ పాల్గొన్నారు.

10న హైదరాబాద్‌లో ధర్నా

కేంద్ర ప్రభుత్వ ప్రజా వ్యతిరేక విధానాలకు నిరసనగా ఈ నెల 10న హైదరాబాద్‌లోని ఇందిరాపార్కు వద్ద జరిగే ధర్నాలో ప్రజలు పాల్గొని జయప్రదం చేయాలని ఐద్వా జిల్లా ప్రధాన కార్యదర్శి పాలడుగు ప్రభావతి పిలుపునిచ్చారు. మంగళవారం స్థానికంగా జరిగిన సమావేశంలో ఆమె మాట్లాడారు. కేంద్ర బడ్జెట్ కార్పొరేట్‌లకు అనుకూలంగా, నిరుపేదలకు వ్యతిరేకంగా ఉందన్నారు. మహిళా సంక్షేమానికి పెద్దగా నిధులు కేటాయించకుండా కేంద్ర ప్రభుత్వం నిర్లక్ష్యం చేసిందని విమర్శించారు. కార్యక్రమంలో పట్టణ కార్యదర్శి భూతం అరుణకుమారి, కునుకుంట్ల ఉమారాణి, కుంభం లక్ష్మమ్మ, నుస్రత్‌ఉన్నిసా, చిన్నపాక మంజుల, నాగమణి, ఆస్మా, అండాలు పాల్గొన్నారు.

జనాభా దామాషా ప్రకారం రిజర్వేషన్లు కల్పించాలి



మాట్లాడుతున్న కాశీరాం

నకిరేకల్ : స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీలకు జనాభా దామాషా ప్రకారం రిజర్వేషన్లు కల్పించాలని బహుజన మహాసభ జిల్లా కన్వీనర్ చెట్టిపల్లి కాశీరాం ప్రభుత్వాన్ని కోరారు. నకిరేకల్‌లో మంగళవారం జరిగిన బహుజన మహాసభ రౌండ్ టేబుల్ సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు. చట్ట సభల్లో, విద్య ఉద్యోగం, సకల సామాజిక రంగాల్లో రిజర్వేషన్లు కల్పించాలన్నారు. ఎస్సీ రిజర్వేషన్ మొత్తం 59 కులాలకు జనాభా నిష్పత్తి ప్రకారం అసెంబ్లీ, పార్లమెంట్‌లో ఆమోదం తెలపాలన్నారు. ఈ సమావేశంలో బొల్లికొండ లింగయ్య, తిరుగుడు రవి, కారింగుల యాదగిరి, పుణ్యమూర్తి, లింగయ్య, యాతాకుల కిరణ్, నకిరేకంటి నరేష్, కాటేపల్లి శ్రీరాములు, నిరంజన్, కనుకుల జాన్ తదితరులు పాల్గొన్నారు.

కనులపండువగా భావనారుషి కల్యాణం



భావనారుషి-భద్రావతి కల్యాణంలో పాల్గొన్న భక్తులు

నాంపల్లి : మండల కేంద్రంలోని శ్రీభక్త మార్కండేయ స్వామి ఆలయంలో రథ సప్తమి సందర్భంగా భావనారుషి–భద్రావతి కల్యాణం మంగళవారం రాత్రి వైభవంగా జరిగింది. స్వామివారికి నూతన పట్టు వస్త్రాలు సమర్పించి అందంగా అలంకరించి కల్యాణం నిర్వహించారు. ఈ సందర్భంగా భక్తులకు అన్నదానం చేశారు. వేడుకలకు భక్తులు భారీ సంఖ్యలో హాజరయ్యారు. కార్యక్రమంలో ఆలయ చైర్మన్ కోట రఘునందన్, ఉమానాగలింగేశ్వర స్వామి ఆలయ చైర్మన్ పెద్దిరెడ్డి అనంతరెడ్డి, వైస్ చైర్మన్ వీరమళ్ల నాగరాజు, గోలి గోపికృష్ణ, గుర్రం గణేశ్, సంగేపు గణేశ్, శ్రీరాములు, సంగెపు పరందాములు, నక్క భువనేశ్వర్, చంద్రమౌళి, గుర్రం భిక్షం, భక్తులు ఉన్నారు.

సంఘీభావ ర్యాలీకి మాదిగలు తరలిరావాలి



మాట్లాడుతున్న మాదిగ జేఏసీ రాష్ట్ర కన్వీనర్ పెరిక కరణ్ జయరాజ్

నల్లగొండ : లక్ష డప్పులు.. వేల గొంతులు కార్యక్రమానికి సంఘీభావంగా ఈ నెల 5న నల్లగొండలో జరిగే సంఘీభావ ర్యాలీకి మాదిగలు అధిక సంఖ్యలో తరలి రావాలని మాదిగ జేఏసీ రాష్ట్ర కన్వీనర్ పెరిక కరణ్ జయరాజ్, జిల్లా చైర్మన్ కత్తుల జగన్ కుమార్ కోరారు. నల్లగొండలోని అంబేద్కర్ జగ్జీవన్ రామ్ భవన్‌లో మంగళవారం ఏర్పాటు చేసిన సమావేశంలో వారు మాట్లాడారు. వినూత్నంగా డప్పుల ర్యాలీ నిర్వహించనున్నట్లు తెలిపారు. ఈ సమావేశంలో పెరిక సంహితారాణి, కత్తుల తులసీదాస్, పెండెం ధనుంజయ, పుట్ట కోటయ్య, నజీర్, వంగూరి శంకర్,కందుల మారయ్య, ఆదిమల్ల లింగయ్య, మేకల నరసింహ, సంగెం జగదీష్, చింత శివరామకృష్ణ,పెరిక అంజయ్య, నాగుల నరసింహ, బొజ్జ రాబర్ట్, పెరిక చిట్టి, కత్తుల సన్నీ, ఇరిగి ప్రసాద్, మాతంగి లింగస్వామి, బుర్రి స్వామి,పెరిక శ్రీను, కందుల రాఖీ, దుబ్బ నాగరాజు, కందుల వెంకట్ పాల్గొన్నారు.

వ్యాక్సిన్‌తో క్యాన్సర్ నివారణ



మాట్లాడుతున్న డాక్టర్ రఘునందన్

నకిరేకల్ : హెచ్‌పీవీ వ్యాక్సిన్ క్యాన్సర్ రాకుండా నివారిస్తుందని రాపోలు ఫౌండేషన్ చైర్మన్ డాక్టర్ రఘునందన్ అన్నారు. ప్రపంచ క్యాన్సర్ దినోత్సవం సందర్భంగా స్థానిక జెడ్పీ హైస్కూల్‌లో మంగళవారం రాపోలు ఫౌండేషన్ ఆధ్వర్యంలో గర్భకోశ ముఖ ద్వారా క్యాన్సర్‌పై అవగాహన కార్యక్రమం ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో ఆయన పాల్గొని మాట్లాడుతూ బాలబాలికలకు 9 నుంచి 15 సంవత్సరాల మధ్య ఈ వ్యాక్సిన్ రెండు డోస్‌లు ఇప్పించడం ద్వారా క్యాన్సర్ బారిన పడకుండా రక్షించవచ్చని తెలిపారు. కార్యక్రమంలో నకిరేకల్ సీనియర్ సివిల్ జడ్జి ఎస్.మంజుల, డాక్టర్లు రాపోలు మంజుల, రాజేశ్వరి, వసంతకుమారి, లీలావతి, సుష్మ, విశ్వజ్యోతి, హెచ్ఎం రాములు తదితరులు పాల్గొన్నారు.

శ్రీరామలింగేశ్వరస్వామి కల్యాణం

మర్రిగూడ: మండలంలోని వట్టిపల్లి గ్రామంలో శ్రీరామలింగేశ్వరస్వామి బ్రహ్మోత్సవాల్లో భాగంగా మంగళవారం శివపార్వతుల కల్యాణ మహోత్సవం నిర్వహించారు. అనంతరం నీల స్వప్న–యాదయ్య అన్నదానం నిర్వహించారు. బుధవారం రథోత్సవం నిర్వహించనున్నామని భక్తులు అధిక సంఖ్యలో హాజరై రథోత్సవాన్ని విజయవంతం చేయాలని ఆలయ చైర్మన్ సిరసవాడ భిక్షం కోరారు.

పీహెచ్‌సీని సందర్శించిన కేంద్ర బృందం

మిర్యాలగూడ : జిల్లాలో అమలవుతున్న జాతీయ ఆరోగ్య కార్యక్రమాలను పరిశీలించడానికి కేంద్రం బృందం(పాపులేషన్ రీసెర్చ్ సెంటర్) సభ్యులు మంగళవారం దామరచర్ల ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని సందర్శించారు. ఈ సందర్భంగా రీసెర్చ్ అధికారి కార్తీక్, డాక్యుమెంటేషన్ అధికారి దేవ్‌రాజ్‌లు ఆస్పత్రిలోని రికార్డులను పరిశీలించి, ప్రజలకు అందుతున్న వైద్య సేవలను అడిగి తెలుసుకొని సంతృప్తి వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ డీఎంహెచ్‌వో గీతావాణి, పీహెచ్‌సీ వైద్యాధికారి నాగేశ్వర్‌రావు, సీహెచ్‌వో మోతిలాల్ శ్రీను, సత్యనారాయణరెడిడ, యామిని పాల్గొన్నారు.

బడ్జెట్‌లో వ్యవసాయ రంగానికి అన్యాయం



కేతేపల్లి : బడ్జెట్ ప్రతులను దహనం చేస్తున్న సీపీఎం నాయకులు

కేతేపల్లి: కేంద్ర బడ్జెట్‌లో వ్యవసాయ రంగానికి తీవ్ర అన్యాయం జరిగిందని సీపీఎం జిల్లా కమిటీ సభ్యుడు బొజ్జ చినవెంకులు ఆరోపించారు. కేంద్ర బడ్జెట్‌ను వ్యతిరేకిస్తూ మంగళవారం సీపీఎం ఆధ్వర్యంలో కేతేపల్లిలో బడ్జెట్ ప్రతులను దహనం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కేంద్రం బడ్జెట్‌లో ఉపాధిహామీ పథకానికి నిధులు తగ్గించి పథకాన్ని నిర్వీర్యం చేసే కుట్ర చేస్తోందన్నారు. కార్యక్రమంలో సీపీఎం మండల కార్యదర్శి సీహెచ్.లూర్దుమారయ్య, సొదయ్య, వంగూరి వెంకన్న, నీలం సైదులు, సుగుణమ్మ, యాదయ్య, గుండాల వెంకన్న తదితరులు పాల్గొన్నారు.

కేంద్ర ప్రభుత్వ దిష్టిబొమ్మ దహనం

నార్కట్‌పల్లి : కేంద్ర బడ్జెట్‌కు వ్యతిరేకంగా సీపీఎం ఆధ్వర్యంలో మంగళవారం నార్కట్‌పల్లిలో కేంద్ర ప్రభుత్వ దిష్టిబొమ్మను దహనం చేశారు. కార్యక్రమంలో కొప్పు శ్రవణ్, ఆమనగంటి ఐలయ్య, అర్థం శ్రీనివాస్, ఆమనగంటి భాస్కర్ , గోపి, అశోక్ తదితరులు పాల్గొన్నారు.

కేంద్ర బడ్జెట్‌లో విద్యారంగానికి మొండి చేయి

కనగల్ : కేంద్ర బడ్జెట్‌లో విద్యారంగానికి మొండి చేయి చూపిందని ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి ఖమ్మంపాటి శంకర్ అన్నారు. మంగళవారం కనగల్‌లో నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడారు. డివిజన్ ఉపాధ్యక్షుడు కిరణ్, హరి, అభిలాష్, నాని అంజి, యశ్వంత్, ప్రవీణ్ పాల్గొన్నారు.

ప్రధాని మోదీ చిత్రపటానికి పాలాభిషేకం



నకిరేకల్ : పాలాభిషేకం చేస్తున్న నాయకులు



చండూరు : పాలాభిషేకం చేస్తున్న నాయకులు

నకిరేకల్ : రాష్ట్రంలోని వివిధ పుణ్యక్షేత్రాలకు, ప్రాజెక్టులకు కేంద్ర పభుత్వం నిధులు భారీ మొత్తంలో కేటాయించడాన్ని హర్షిస్తూ నకిరేకల్ పట్టణంలో బీజేపీ నాయకులు ప్రధాని మోదీ చిత్రపటానికి పాలాభిషేకం చేశారు. కార్యక్రమంలో బీజేపీ మండల అధ్యక్షుడు బుడిగె సైదులు, మండల వెంకన్న, గుడుగుంట్ల సాయన్న, యానాల శ్రీనివాస్‌రెడ్డి, జిల్లా డాకయ్య, తాటికొండ రామ్మూర్తి, పుట్ట వెంకన్న, రాములు, నాగరాజు, రాజశేఖర్‌రెడ్డి, విజయ్, వీరస్వామి తదితరులు పాల్గొన్నారు.

చండూరు : కేంద్ర బడ్జెట్‌పై హర్షం వ్యక్తం చేస్తూ ప్రధాని నరేంద్ర మోదీ చిత్రపటానికి బీజేపీ మండల, మున్సిపల్ అధ్యక్షులు ముదిగొండ ఆంజనేయులు, పందుల సత్యం గౌడ్ ఆధ్వర్యంలో మండల కేంద్రంలో పాలాభిషేకం చేశారు. కార్యక్రమంలో నియోజకవర్గ జాయింట్ కన్వీనర్ కాసాల జనార్దన్‌రెడ్డి, ఓబీసీ మోర్చా రాష్ట్ర అధికార ప్రతినిధి కోమటి వీరేశం, జిల్లా కౌన్సిల్ సభ్యుడు నకిరేకంటి లింగస్వామి, ఎస్సీ మోర్చా జిల్లా ప్రధాన కార్యదర్శి అన్నెపర్తి యాదగిరి, నరేందర్‌రెడ్డి, శ్రీను, యాదయ్య, శ్రీధర్, ఆంజనేయులు, గురుస్వామి, శివ, పవన్, శ్రీకాంత్, వెంకటేశం, రవీందర్, కృష్ణ, కిరణ్, సాగర్, నర్సింహ, సాయి పాల్గొన్నారు.

కేతేపల్లి: కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన బడ్జెట్‌పై హర్షం వ్యక్తం చేస్తూ మంగళవారం మండల కేంద్రంలో బీజేపీ నాయకులు ప్రధాని నరేంద్రమోదీ ఫ్లెక్సీకి పాలాభిషేకం చేశారు. కార్యక్రమంలో బీజేపీ మండల అధ్యక్షుడు పిట్టల వెంకట్, కిసాన్‌మోర్చా జిల్లా ప్రధాన కార్యదర్శి గుడుగుంట్ల సాయన్న, నాయకులు కూరెల్లి వెంకటేశ్వర్లు, తాడోజు నర్సింహాచారి, గడ్డం వేణుగోపాల్‌రెడ్డి, సమ్మెట విజయలక్ష్మి, వి.నాగయ్య, పద్మ, అఖిల్, శైలజ పాల్గొన్నారు.

గాదరి కిశోర్ సమక్షంలో బీఆర్ఎస్‌లో చేరిక



బీఆర్ఎస్ పార్టీలోకి ఆహ్వానిస్తున్న మాజీ ఎమ్మెల్యే గాదరి కిశోర్‌కుమార్

శాలిగౌరారం: మండలంలోని పెర్కకొండారం గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు మంగళవారం స్థానిక బీఆర్ఎస్ నాయకులు నూక జానయ్య, దుబ్బ వెంకన్న ఆధ్వర్యంలో తుంగతుర్తి మాజీ ఎమ్మెల్యే గాదరి కిశోర్‌కుమార్ సమక్షంలో బీఆర్ఎస్ పార్టీలో చేరారు. వారికి కిశోర్ కుమార్ గులాబీ కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్యే మాట్లాడుతూ రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో బీఆర్ఎస్ గెలుపే లక్ష్యంగా కార్యకర్తలు ముందుకు సాగాలని కోరారు. పార్టీలో చేరినవారిలో మాచర్ల రాజు, పగిడిమర్రి వెంకన్న, మేడిపల్లి శ్రీను, శీలం రమేష్, వంగూరి లక్ష్మీనారాయణలు ఉన్నారు.

క్లస్టర్ల రీ ఆర్గనైజేషన్ చేయాలని వినతి



వినతి పత్రం అందజేస్తున్న ఏఈఓలు

కట్టంగూర్ : నకిరేకల్ నియోజకవర్గంలో క్లస్టర్ రీ ఆర్గనైజేషన్ చేయాలని కోరుతూ మంగళవారం నియోజకవర్గంలోని ఏఈఓలు నకిరేకల్ ఏడీఏ హరితకు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఏఈఓలు మాట్లాడుతూ ప్రభుత్వ ఆదేశాల మేరకు ప్రతి ఏఈఓకు 5వేల ఎకరాల పరిమితి ఉండగా నకిరేకల్ నియోజకవర్గంలోని ప్రతి ఏఈఓకు 10 నుంచి 20 వేల ఎకరాలు ఉండడంతో తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నామని తెలిపారు. ప్రతి ఏఈఓకు 5 ఎకరాలు ఉండేలా క్లస్టర్‌ను రీఆర్గనైజేషన్ చేయాలని కోరారు. కార్యక్రమంలో ఏఈఓలు కల్లపల్లి పరుశురాములు, నవీన్, మోహిన్, కీర్తి, ప్రదీప్, శ్రావణ్, లింగయ్య, బాలరాజు, ఇదహితుల్లా, ఉమేష్, నాగరాజు ఉన్నారు.

నూతన ఎంపీటీసీ స్థానంగా సరంపేట

మర్రిగూడ: మండలంలోని సరంపేట గ్రామాన్ని నూతనంగా ఎంపీటీసీ స్థానంగా ప్రభుత్వం ప్రకటించింది. సరంపేటలో ఎంపీటీసీ స్థానంలో మేటిచందాపురం, కొట్టాల గ్రామాలను చేర్చారు. గతంలో మండలంలో మొత్తం 11 స్థానాలు ఉన్నాయి. అంతంపేట, నామాపురం గట్టుప్పల్ పరిధిలోకి వెళ్లాయి. లెంకలపల్లి పరిధిలో ఉన్న సరంపేటను ఈసారి మేటిచందాపురం, కొట్టాల గ్రామాలను కలిపి ఎంపీటీసీ స్థానంగా ప్రకటించారు. దీంతో మొత్తం 10 ఎంపీటీసీ స్థానాలు, 18 గ్రామపంచాయతీలు అయ్యాయి. మండలంలో తిరగండ్లపల్లి, యరగండ్లపల్లి, మర్రిగూడ, వట్టిపల్లి, దామెర బీమనపల్లి, లెంకలపల్లి, శివన్నగూడ, ఖుదాబాక్షపల్లి, రాంరెడ్డిపల్లి, సరంపేట స్థానాలను ప్రభుత్వం ప్రకటించింది.

హైవే దిగాలంటే సర్కస్ ఫీట్లు చేయాల్సిందే !



హైవే రోడ్డుపై దిగి ఊరిలోకి వచ్చేందుకు ఇబ్బందులు పడుతున్న గ్రామస్తులు

- హైవే పైనే నిలుపుతున్న బస్సులు
- సుమారు పదిహేను ఫీట్లకు పైగా ఎత్తులో హైవే రోడ్డు
- కిందకు దిగాలంటే ఇబ్బందులు పడుతున్న ప్రయాణికులు

చిట్యాల: మండలంలోని వెలిమినేడు గ్రామంలో హైవే రోడ్డుపై నుంచి గ్రామంలోకి వచ్చేందుకు ప్రయాణికులు, గ్రామస్తులు ఇబ్బందులు పడుతున్నారు. హైవే రోడ్డు పైనే బస్సులు ఇతర వాహనాలను నిలుపుతున్నారు. దీంతో గ్రామస్తులు ఊరిలోకి వచ్చేందుకు హైవే రోడ్డు మీద నుంచి కిందకి ఉన్న సర్వీస్ రోడ్డులోకి వచ్చేందుకు సర్కస్ ఫీట్లు చేస్తూ కిందకు దిగాల్సిన పరిస్థితి నెలకొంది. సుమారు పదిహేను ఫీట్లకు పైగా ఎత్తుగా ఉండే హైవే రోడ్డు నుంచి కిందకు దిగేందుకు ఎలాంటి ఏర్పాట్లు లేవు. దీంతో హైవే రోడ్డు మీద నుంచి కిందకు కొంతమేర తొలగించి ఏర్పాటు చేసిన బాట మీదుగానే గ్రామస్తులు దిగుతున్నారు. హైదరాబాద్, సూర్యాపేట, నల్లగొండ, మిర్యాలగూడ నుంచి వచ్చే ఎక్స్‌ప్రెస్ బస్సులు గ్రామంలోని సర్వీస్ రోడ్డు మీదుగా వెళ్లవు. వీటిలో ప్రయాణించే గ్రామస్తులు వెలిమినేడు గ్రామానికి చేరుకున్నప్పుడు హైవే రోడ్డుపైనే దిగాల్సి వస్తోంది. హైవే రోడ్డు నుంచి సర్వీస్ రోడ్డులోకి దిగలేక వృద్ధులు, చిన్నారులు అప్పుడప్పుడు ప్రమాదాల బారిన పడుతున్నారు. హైవే రోడ్డు నిర్వహణ సంస్థ అధికారులు స్పందించి వెలిమినేడులోని హైవే రోడ్డు మీద నుంచి కిందకు దిగేందుకు హైవే రోడ్డుకు ఇరువైపులా మెట్లను ఏర్పాటు చేయాలని గ్రామస్తులు, ప్రయాణికులు కోరుతున్నారు.

ఎల్ఐసీ కార్యాలయం ఎదుట ధర్నా

నల్లగొండ: ఇన్సూరెన్స్ రంగంలో ప్రైవేటు పెట్టుబడులు 74 నుంచి వంద శాతం పెంచాలని కేంద్ర ప్రభుత్వం తీసుకున్న నిర్ణయానికి వ్యతిరేకంగా మంగళవారం నల్లగొండలోని ఎల్ఐసీ కార్యాలయం ఆవరణలో మధ్యాహ్న భోజన విరామ సమయంలో ఎంప్లాయిస్ యూనియన్ ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా యూనియన్ నాయకులు మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం తన నిర్ణయాన్ని వెనక్కు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఇన్సూరెన్స్ రంగంలో ప్రవేట్ పెట్టుబడుల వల్ల ప్రజల్లో నమ్మకం పోతుందని, ఉద్యోగులకు ఉద్యోగ భద్రత ఉండదన్నారు. కార్యక్రమంలో పోలె లింగయ్య, వేముల శ్రీనివాస్, క్రాంతి కుమార్, సీహెచ్ రమేష్, కే సత్యనారాయణ, రామయ్య, శ్రీకాంత్, సులోచన పాల్గొన్నారు.

నీటి ఎద్దడి నివారణకు చర్యలు



అవగాహన కల్పిస్తున్న ఏఈ వెంకటేశ్వర్లు

మర్రిగూడ : రానున్న వేసవిని దృష్టిలో ఉంచుకుని నీటి ఎద్దడి నివారణకు చర్యలు చేపడుతున్నామని ఆర్‌డబ్ల్యూఎస్ ఏఈ వెంకటేశ్వర్లు తెలిపారు. మంగళవారం మండలంలోని కొండూరు, వట్టిపల్లి, బట్లపల్లి గ్రామాల్లో నీటి సరఫరా పరిశీలనతోపాటు నీటి వినియోగంపై ప్రజలకు అవగాహన కల్పించారు. కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శులు వంశీకృష్ణ, మధు, శ్రవణ్‌కుమార్, మిషన్ భగీరథ నీటి సరఫరా సిబ్బంది పాల్గొన్నారు.

క్రీడా పరికరాల పంపిణీ

చిట్యాల: పట్టణంలోని జెడ్పీహెచ్ఎస్ విద్యార్థులకు మంగళవారం లయన్స్‌క్లబ్ ప్రతినిధి రేపాల మదన్ మోహన్ సహకారంతో క్రీడా పరికరాలు అందజేశారు. కార్యక్రమంలో హెచ్ఎం జి.మాధవి, చిట్యాల లయన్స్ క్లబ్ అధ్యక్షుడు జనగాం రవీందర్ గౌడ్, ప్రధాన కార్యదర్శి రేగులగడ్డ నర్సింహగౌడ్, కోశాధికారి కొల్లోజు శ్రీకాంత్, పిచ్చయ్య, అశోక్ రెడ్డి, నీలం రెడ్డి, పాటి మాధవరెడ్డి, పందిరి రమేష్, వేణుగోపాల్‌రెడ్డి, పరమేష్, రాజుగౌడ్, మహేందర్ రెడ్డి, భాస్కర్‌రెడ్డి పాల్గొన్నారు.



క్రీడా పరికరాలతో విద్యార్థులు